Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 118 | Wednesday 09.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 118 | బుధవారం 09. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

ఎయిర్‌పోర్టు పనులు త్వరలో...

## పూర్తి చేస్తాం

భోగాపురం ఎయిర్‌పోర్టుపై రామ్మోహన్ తాజా కామెంట్స్



విజయనగరం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సంచలన ప్రకటన చేశారు. ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 71 శాతం పనులు అయ్యాయని తెలిపారు. మట్టి పనులు వందశాతం, రన్ వే 97%, ట్యాక్సీ వే 92% టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఏటిసి 72 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం చేశామని చెప్పారు. ఎయిర్ పోర్ట్‌కు మిగతా 2 లో

పోలీసులను బట్టలూడదీసి....

# కొడతాం..



రాప్తాడు నియోజకవర్గ పర్యటనలో జగన్ తీవ్ర వ్యాఖ్యలు

పోలీసుల యూనిఫామ్ ఊడదీసి ఉద్యోగాలు లేకుండా చేస్తామని వార్నింగ్

చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపాటు

ఏపీలో బీహార్ తరహా పాలన - రెడ్ బుక్ రాజ్యాంగం : జగన్ తీవ్ర విమర్శ

రాష్ట్రంలో 57 ఎంపీపీ పదవులకు గాను మెజార్టీ పదవులు వైకాపా కైవసం

రామగిరి లో మెజార్టీ ఉన్నా వాయిదా వేయించిన వైనం

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :: వైసీపీ అధినేత జగన్ ఈరోజు శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించారు. ఇటీవల హత్యకు గురైన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పోలీసులపై విరుచుకుపడ్డారు. బట్టలూడదీసి కొడతామని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిఫామ్ ఊడదీసి ఉద్యోగాలు లేకుండా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి కొమ్ముకాస్తూ వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. లింగమయ్య కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని జగన్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారిపోయాయని... రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో టీడీపీకి భంగపాటు కలిగిందని... 50 చోట్ల ఎన్నికలు జరిగితే 39 స్థానాల్లో వైసీపీ గెలుపొందిందని చెప్పారు. టీడీపీకి బలం లేకపోయినా ఎన్నికల్లో నిలుస్తోందని విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. సీఎంగా ఉన్నాననే అహంకారంతో చంద్రబాబు ఉన్నారని... నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై కుట్రపూరితంగా కేసులు పెట్టి వేధించారని జగన్ మండిపడ్డారు. పోసాని కృష్ణమురళిపై 18 అక్రమ కేసులు బనాయించి వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగం సురేశ్ పై తప్పుడు మిగతా 2 లో

వాలంటీర్ల జీతాలు...

## ఎలా ఇచ్చారో తెలీదు..?



అరకు జిల్లా ,**చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరకు పర్యటన కొనసాగుతోంది. రెండో రోజు డుంబ్రిగుడ మండలం కురిది గ్రామం రచ్చబండలో పవన్ పాల్గొని ప్రసంగించారు. వాలంటీర్లకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం ఎలాంటి ఆధారం లేకుండా చేశారని.. మంత్రి నారా లోకేష్‌తో కేబినెట్‌లో చర్చించడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. వాలంటీర్లకు జీతాలు కూడా ప్రభుత్వం నుంచి ఇవ్వలేదన్నారు. వాలంటీర్ల జీతాలు ఎలా ఇచ్చారో తెలీదని... మీకు సంబంధించిన వాలంటీర్ నాయకులను జీతాలు ఎలా ఇచ్చారో అడిగి తెలుసుకోవాలని ప్రజలకు తెలిపారు. సీఎం చంద్రబాబు దృష్టిలో మాత్రమే కాకుండా కేబినెట్ దృష్టిలో మిగతా 2 లో

చావు ఇంటికొచ్చి...

## జేజేలా..?

జగన్‌పై పరిటాల సునీత ఆగ్రహం



శ్రీసత్యసాయి జిల్లా, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : రాప్తాడు నియోజకవర్గం లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన పై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే జగన్ పరామర్శకు వచ్చారా.. ఎన్నికల ప్రచారానికి వచ్చారా అంటూ ఫైర్ అయ్యారు. చావు ఇంటికి వచ్చి జ... మిగతా 2 లో

బియ్యం దొంగ...

## పేర్ని నాని..

పేర్నినానిని ఉతికారేసిన మంత్రి కొల్లు



కృష్ణా జిల్లా, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : మద్యం విక్రయాలపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన అవినీతి ఆరోపణలను ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా ఖండించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బియ్యం దొంగ పేర్ని నానివి కారుకూతలు, పిచ్చివాగుడు అంటూ మండిపడ్డారు. మద్యం దుకాణాల నుంచి కూటమి ఎమ్మెల్యేలు మామూళ్లు వసూళ్లు చేస్తున్నారని చేసిన చెత్త ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మద్యం విధానంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడింది గత ప్రభుత్వమే అని అన్నారు. పేర్ని నాని చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. రాష్ట్రంలో పారదర్శకంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం సబ్ పేరుతో ఎక్సైజ్ శాఖను విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ షాపుల పేరుతో అక్రమ మద్యాన్ని మిగతా 2 లో

మార్క్ శంకర్ కోలుకోవాలని...

## భగవంతున్ని ప్రార్థిస్తున్నా..

పవన్ కుమారుడికి ప్రమాదంపై చంద్రబాబు, లోకేష్ స్పందన



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు పోస్ట్ చేశారు. అలాగే మంత్రి లోకేష్ కూడా పవన్ కుమారుడికి జరిగిన ప్రమాదంపై స్పందించారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

**బాబు ట్వీట్ ఇదే :**

'సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ మిగతా 2 లో

జీరో శాతానికి పడిపోయిన...

## జీఎస్టీ వృద్ధిరేటు..

: కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : జీఎస్టీ వృద్ధిరేటు జీరో శాతానికి పడిపోవడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 మార్చి నెల అధికారిక గణాంకాలను పరిశీలిస్తే భట్టి విక్రమార్క వాదనలు పూర్తిగా అవాస్తవమని తేలిపోయింది. మా సలహాలు, హెచ్చరికలను ప్రభుత్వం మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆవిరవుతున్న కుబేరుల సంపద

ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ దేశంలో అన్ని రంగాలపై క్రమంగా పడుతోంది. స్టాక్ మార్కెట్ నేల చూపుల విషయం కాసేపు పక్కనబెడదాం. రేపటి రోజుల ఇంకా ఎలాంటి టారిఫ్ విధిస్తారోనన్న భయం బిజినెస్‌మేన్లను వెంటాడుతోంది.అమెరికా- చైనా మధ్య సుంకాల యుద్ధం, ఆర్థిక మాంద్యం భయం స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులను కదిలించాయి, స్టాక్ మార్కెట్ దాదాపు 5 శాతం క్షీణతను చవిచూసింది. దీనివల్ల పెట్టుబడిదారులు రూ.20 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు క్షీణించింది. అదే సమయంలో, నిఫ్టీ కూడా 1,160 పాయింట్లకు పైగా క్షీణించింది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున సంభవించిన క్షీణత తర్వాత ఈ క్షీణతను అతిపెద్ద క్షీణతగా పరిగణిస్తున్నారు ఆర్థిక నిపుణులు. స్టాక్ మార్కెట్ దాదాపు 6 శాతం క్షీణతను నమోదు చేసింది. ఒక్క రోజులోనే పెట్టుబడిదారులు రూ.31 లక్షల కోట్లు నష్టపోయారు.గత 3 దశాబ్దాలకు పైగా, స్టాక్ మార్కెట్లో ఇలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. చైనా వస్తువులపై సుంకాలు విధించడం ద్వారా అమెరికా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరపరుస్తోందని చైనా సోమవారం ఆరోపించింది. అమెరికా ఈ సుంకాల విధానం అంతర్జాతీయ వాణిజ్య నియమాలను విస్మరించడమే. ఇది ప్రపంచంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. చైనా వస్తువులపై ట్రంప్ 34 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించారు. అమెరికాకు ప్రతిస్పందిస్తూ, చైనా కూడా అమెరికన్ వస్తువులపై అదే రేటుతో సుంకం విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ సుంకాల యుద్ధ వాతావరణంలో హాంకాంగ్, షాంఘై స్టాక్ మార్కెట్లు క్షీణతను చూశాయి.. చైనాలో 2015 భయాందోళనలు కారణంగా ఆగస్టు 24, 2015 షేర్ మార్కెట్ క్రాష్ అయ్యింది. సెన్సెక్స్ 1,624 పాయింట్లు (5.94%) క్షీణత నమోదు చేసుకుంది. చైనా యువాన్ పతనం, ప్రపంచ మార్కెట్లలో భయాందోళనలు. బ్రెక్సిట్ భయాందోళనలు, చౌకైన చమురును ఆర్థికంగా దెబ్బతీశాయి. భారతదేశం కూడా ఈ క్షీణతలో చిక్కుకుంది. దాని కారణంగా ఒక్క రోజులోనే 7 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయాయి. ఇది ఒక హెచ్చరిక. రెండు వైపులా ప్రపంచ సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రంప్ దెబ్బకు ఒక్కరోజులో నలుగురు భారతీయుల కుబేరుల సంపద 10.3 బిలియన్ డాలర్లు క్షీణించింది. ఈ విషయాన్ని ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ వెల్లడించింది.భారతీయుల సంపన్నుల జాబితాలో తొలి నాలుగు స్థానాల్లో ఉన్నారు ప్రముఖ వ్యాపారవేత్తలు. వారిలో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, సావిత్రి జిందాల్ ఫ్యామిలీ, శివ్ నాడార్. సోమవారం స్టాక్ మార్కెట్ కుప్పకూలాయి. దాని దెబ్బకు ఆయా వ్యాపారవేత్తల సంపద ఒక్క రోజు భారీగా తగ్గింది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ స్వయంగా వెల్లడించింది. దాదాపు 10.3 బిలియన్ డాలర్లు సంపద క్షీణించినట్లు వెల్లడించింది.దేశంలో అత్యంత ధనికుడు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ. ఆయన సంపద విలువ ఒక్కరోజు 3.6 బిలియన్ డాలర్లు తగ్గిపోయింది. ప్రస్తుతం ఆయన సంపద 87.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది.ఇక అదానీ గ్రూప్‌ను నడుపుతున్న గౌతమ్ అదానీ సంపదలో 3 బిలియన్ల డాలర్ల తగ్గుదల స్పష్టంగా కనిపించింది. ఆయన నికర విలువ ఇప్పుడు 57.3 బిలియన్లు డాలర్లకు చేరింది.జిందాల్ గ్రూప్ యజమానులైన సావిత్రి జిందాల్ ఫ్యామిలీ 2.2 బిలియన్లు డాలర్లను కోల్పోయింది. ప్రస్తుతం వారి సంపద 33.9 బిలియన్లు పడిపోయింది. ప్రపంచ ధనవంతుల జాబితాలో 45వ స్థానంలో ఉన్నారు ఆమె.హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకురాలు శివ్ నాడార్ ఈ జాబితాలోకి చేరిపోయారు. సోమవారం ఒక్కరోజు ఆయన సంపద 1.5 బిలియన్ డాలర్లు నష్టాన్ని చవిచూసింది. దీంతో ఆయన సంపద విలువ ప్రస్తుతానికి 30.9 బిలయన్లు డాలర్లుగా ఉంది.ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. దీంతో వ్యాపారవేత్తల సంపద ఆవిరైపోయింది. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, అమెరికాలో మాంద్యం భయాల కారణంగా పెట్టుబడిదారులు ఆలోచనలోపడ్డారు. సోమవారం రోజు బీఎస్ఈ సెన్సెక్స్ 2,200 పాయింట్లు పడిపోయింది. అటు నిఫ్టీ కూడా 700 పాయింట్లు పైగానే కోల్పోయింది. సెన్సెక్స్ బోర్డులో మదుపరులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో అన్ని సూచీలకు సెగ తగిలింది.ప్రపంచ కుబేరుల పరిస్థితికి వద్దాం. 2025లో వారెన్ బఫెట్ సంపద 12.7 బిలియన్ డాలర్లు పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలాన్ మస్క్ సంపద 130 బిలియన్ డాలర్లు తగ్గి 302 బిలియన్ డాలర్లకు పడిపోయింది. జెఫ్ బెజోస్ సంపద 45.2 బిలియన్ డాలర్లు తగ్గి 193 బిలియన డాలర్లకు చేరుకుంది.మార్క్ జూకర్ బర్గ్ సంపద 28.1 బిలియన్ డాలర్లు తగ్గి 179 బిలియన్ డాలర్లు చేరింది. బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద 18.6 బిలియన్లు తగ్గి 158 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బిల్ గేట్స్ సంపద సైతం 3.38 బిలియన్ డాలర్లు క్షీణించింది. 155 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ తెలిపింది.

# పోలీసులను బట్టలూడదీసి....

కేసులు పెట్టి 145 రోజులు జైల్లో ఉంచారని అన్నారు. ఇవన్నీ ప్రభుత్వం, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలేనని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విధానం బీహార్ తరహా పాలనను తలపిస్తోందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ వైసిపి నాయకులను, కార్యకర్త లను భయభ్రాంతులకు గురిచేస్తూ వ్యవహరించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా తాను రెడ్ బుక్ ఓపెన్ చేస్తే ఎంతోమందికి ఉచ్చ పడుతుందని బెదిరించడం శోచనీయం అన్నారు.

ఇక రామగిరి మండల విషయానికి వస్తే పదిమంది ఎంపీటీసీ సభ్యులకు గాను 9 మంది వైకాపా సభ్యులు ఉండగా కేవలం ఒక సభ్యుడు మాత్రమే టిడిపికి ఉన్న విషయం తెలిసిందే. కానీ ఎన్నికలు నిర్వహించకుండా ఎంపీటీసీ సభ్యులను పోలీసులు తీసుకెళ్లి పెనుకొండ పోలీస్ స్టేషన్లో ఉంచి, ఎక్కడ ఎంఆర్ఓ కు బైండోవర్ చేయడం దేనికని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా ఎంపీటీసీ సభ్యులను బలవంతంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆమె తనయుడు పరిటాల శ్రీరామ్ లతో ఎస్ఐ సుధాకర్ యాదవ్ వాట్సాప్ కాల్ ద్వారా మాట్లాడించడం జరిగిందన్నారు. ఇదే సందర్భంలో ఎంపీటీసీ సభ్యుల కుటుంబ సభ్యులతో సైతం మాట్లాడించారు. కేవలం ఎంపీటీసీ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి టిడిపి వైపు తిప్పుకోవడానికి అలా చేశారని జగన్ ఆరోపించారు. అనంతరం పోలీసుల సమక్షంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కోర్టు,అధికారులు ఆదేశించినప్పటికీ అందుకు విరుద్ధంగా ఎన్నికకు ఆలస్యంగా తీసుకెళ్లి కోరం లేదని ఎన్నిక వాయిదా వేసిన విషయం తెలిసిందే అన్నారు. ఇదిలా ఉండగా ఉగాది పండుగ సందర్భంగా జరిగిన ఘర్షణ లో టిడిపికి చెందిన నాయకుల చేతిలో దాడికి గురై తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన లింగమయ్య అంత్యక్రియలకు కూడా కార్యకర్తలను ప్రజలను రానివ్వకుండా కేవలం పోలీసులు సమక్షంలోని అంత్యక్రియలు నిర్వహించారు. మృతి చెందిన లింగమయ్య కుటుంబ సభ్యుల తో అదే రోజు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్లో మాట్లాడుతూ ధైర్యం చెప్పారు . నేడు స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి లింగమయ్య కుటుంబ సభ్యులను జగన్ స్వయంగా పరామర్శించారు.

# బియ్యం దొంగ...

అమ్ముకుని జేబులు నింపుకున్నారని ఆరోపించారు. ఎక్సైజ్‌లో గత ప్రభుత్వం చేసిన అవినీతి బయటపడుతుంటే చూసి తట్టుకోలేక ప్రజలను దారి మళ్లించారని ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆ ఘనత కూటమి సర్కార్‌దే :**

మద్యంలో వైసీపీ హయాంలో జరిగిన అవినీతిపై సీఐడీ ఎంక్వైరీ జరుగుతోందని.. సిట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సిట్ వేసిన సాయంత్రం తాడేపల్లిలో ఫైల్స్ దగ్ధం చేశారన్నారు. ఏ తప్పు చేయకపోతే ఫైల్స్ తగలబెట్టడం ఎందుకు..? ముందస్తు బెయిల్ ఎందుకు అని ప్రశ్నించారు. 'బెల్టు షాపులకు వేలం పాటలు నిర్వహించిందే కూడా మీరే. మీ అనుయాయులతో వేలం పాటలు పెట్టి దోచుకున్నారు' అంటూ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన ఎక్సైజ్ పాలసీని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 3400 షాపులకు టెండర్లు పిలిస్తే 90వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. రూ.1800 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు. గీత కార్మికులకు కూడా 340 దుకాణాలు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.

**అన్నీ బయటకు వస్తాయ్ :**

గత ప్రభుత్వంలో అమ్మిన అక్రమ, కల్తీ మద్యం నిల్వలన్నింటినీ డిపోల్లో పక్కన పెట్టామని.. టెస్ట్‌లు చేశామన్నారు. విచారణలో అన్నీ బయటకు వస్తాయని అన్నారు. డిస్టలరీల కరెంట్ బిల్లుల నుంచి చాలా సూక్ష్మంగా విచారణ జరుగుతోందని తెలిపారు. ఎవరైతే దొంగలు ఉన్నారో వారందరూ బయటకు వస్తారన్నారు. గత ప్రభుత్వంలో అక్రమంగా తయారు చేసిన మద్యాన్ని తాము ఎక్కడా కూడా అమ్మలేదన్నారు. చాలా నాణ్యతతో కూడిన మద్యాన్ని అమ్ముతున్నామని చెప్పారు. 12 రకాలైన నాణ్యతా పరీక్షలు చేస్తున్నామని.. ల్యాబ్ లన్నింటినీ కంప్యూటరైజ్డ్ చేసి నాణ్యమైన మద్యాన్ని అమ్ముతున్నామని స్పష్టం చేశారు. గతంలో ఎప్పుడు కూడా మద్యం నాణ్యతను పరీక్షించలేదన్నారు. కేవలం అల్కాహాల్ పర్సంటేజ్ పరీక్ష మాత్రమే చేసి కల్తీ మద్యాన్ని అమ్మి ప్రజల ప్రాణాలను తీశారని ఫైర్ అయ్యారు. వైసీపీ దోపిడీ వల్ల మల్టీ నేషనల్ కంపెనీలు అన్నీ రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయని ధ్వజమెత్తారు.

**అన్నీ చేసి.. టీడీపీపై నిందారోపణలా :**

రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన మల్టీ నేషనల్ కంపెనీలు అన్నింటినీ మళ్లీ రాష్ట్రానికి తీసుకొచ్చి 350 బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి రాష్ట్రంలోకి అక్రమ మద్యం రవాణాను అరికట్టామన్నారు. అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావడం వల్ల మద్యం విక్రయాలు పెరిగాయని.. దాన్ని టార్గెట్ ఫిక్స్ చేయడం అంటే ఎలా అని అన్నారు. రాష్ట్రాన్ని గంజాయి మయం చేసిన ఘనత గత ముఖ్యమంత్రి జగన్ ది అంటూ మండిపడ్డారు. ఆ నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఇంటి ముందు ఓ ఆడబిడ్డపై గంజాయి మత్తులో అఘాయిత్యానికి పాల్పడితే దిక్కు లేదన్నారు. ఇవాళ ఆడపిల్ల వైపు చూడాలంటే భయపడే విధంగా కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. తోట చంద్రయ్య అనే ఓ బీసీ సోదరుడి పీక కోసి హత్య చేసింది వైసీపీ నేతలు కాదా అని ప్రశ్నించారు. మాచర్లలో నడి రోడ్డుపై టీడీపీ బీసీ నేత బోండా ఉమా కారుపై దాడి చేసిన వ్యక్తికి మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇచ్చింది వైసీపీ కాదా అని నిలదీశారు. ఇన్ని దుర్మార్గాలు చేసి నేడు టీడీపీ ఎమ్మెల్యేలపై నిందారోపణలు చేస్తారా అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**పేర్నినాని.. ఇది గమనించు :**

గత వైసీపీ ప్రభుత్వంలో గల్లీకి ఒక వసూల్ రాజా ఉండేవారన్నారు. ఇవాళ ఇసుకలో గానీ, మద్యంలో గానీ చాలా పారదర్శకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. సిట్ నివేదికలు వచ్చిన వెంటనే అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామన్నారు. సిగ్గు లేకుండా పేదల బియ్యాన్ని బొక్కేసిన పేర్ని నాని మొన్నటి వరకు అడ్రస్ లేకుండా పోయారన్నారు. ఇవాళ ముందస్తు బెయిల్ వచ్చిందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. 'పై నుంచి వచ్చిన స్క్రిప్ట్ చదివితే సరిపోదు. మీరు చేసిన ప్రతి కుంభకోణం బయటపడుతుంది.. 8400 బస్తాల పేదల బియ్యాన్ని కాకినాడ పోర్టు నుంచి అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తి పేర్ని నాని.. దోచుకున్న బియ్యానికి ఫైన్ కట్టేస్తే కేసు మాఫీ అయిపోదన్న విషయాన్ని పేర్ని నాని గమనించాలి' అని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యలు చేశారు.

# మార్క్ శంకర్ కోలుకోవాలని...

చదువుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

**లోకేష్ ఏమన్నారంటే :**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు చదువుకుంటున్న సింగ్‌పూర్‌లోని స్కూల్‌లో అగ్నిప్రమాదం ఘటన విని షాక్‌కు గురయ్యానన్నారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధాకరమన్నారు. మార్క్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో పవన్ కుటుంబానికి ధైర్యం చేకూర్చాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు.

**ఇదీ జరిగింది :**

కాగా... పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో చదువుకుంటున్నాడు. అయితే శంకర్ చదువుతున్న స్కూల్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ఆ ప్రమాదంలో చిన్నారి చిక్కుకున్నాడు. ఈ ప్రమాదంలో శంకర్ చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయి. అదే విధంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో ఇబ్బందులకు లోనయ్యాడని తెలుస్తోంది. ప్రస్తుతం మార్క్ శంకర్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. అయితే ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్‌కు కుమారుడికి జరిగిన ప్రమాద విషయం తెలిసింది. పర్యటన నిలిపి వేసి సింగపూర్ వెళ్లాలని పవన్‌కు అధికారులు, నాయకులు సూచించారు. కానీ 'అరకు సమీపంలోని కురిడి గ్రామం సందర్శిస్తానని ఆ గ్రామ గిరిజనులకు నిన్న మాట ఇచ్చానని.. కాబట్టి ఆ గ్రామం వెళ్ళి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకొంటాను' అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తి చేసి వెళ్తానని తెలిపారు. మన్యంలో పర్యటన ముగించుకొని విశాఖ చేరుకోనున్న పవన్.. అక్కడి నుంచి సింగపూర్ వెళ్లనున్నారు.

**అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణానికి నేడు శంకుస్థాపన :**

ఏపీ రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంతిల్లు నిర్మించుకోనున్నారు. నేడు (ఏప్రిల్ 9) శంకుస్థాపన జరగనుంది. రాజధాని ప్రాంతంలో సీఎం చంద్రబాబు నివాసం ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. వెలగపూడి సచివాలయం వెనుక, ఈ9 రహదారి పక్కన కొంత భూమిని కొనుగోలు చేసిన చంద్రబాబు, బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి గృహ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. 2014లో రాజధానిగా అమరావతిని ప్రకటించిన తర్వాత, చంద్రబాబు నాయుడు పాలనను ఇక్కడి నుంచే కొనసాగించారు. అయితే, రాజధాని నిర్మాణంపైనే దృష్టి సారించిన ఆయన సొంతిల్లు నిర్మాణం గురించి పెద్దగా పట్టించుకోలేదు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, అమరావతిని దేశంలోనే అగ్రగామి రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ఈ క్రమంలోనే నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, నిర్మాణాలను వేగవంతం చేశారు. ఇప్పుడు సొంతిల్లు నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించనున్నారు. చంద్రబాబు సొంతిల్లు కట్టుకుంటుండటంతో రాజధాని రైతుల్లోనూ నమ్మకం పెరిగింది. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు చంద్రబాబు స్వయంగా ఇల్లు నిర్మించుకుంటుండడంతో తమకు మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నారు. రాజధాని ఎంపిక నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రతి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యానికి చంద్రబాబు ప్రాధాన్యతనిచ్చారు. అమరావతిపై కుట్రలు జరిగినప్పుడు రాజధాని రైతులకు అండగా నిలిచారు. ఇప్పుడు ఆయన స్వయంగా ఇల్లు నిర్మించడంతో రాజధాని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర నిధులు, ప్రముఖ సంస్థల ఏర్పాటు, వేగంగా జరుగుతున్న నిర్మాణ పనులతో అమరావతి ప్రాంతంలో సానుకూల వాతావరణం నెలకొంది. చంద్రబాబు నివాస పనులతో అమరావతికి కొత్త శోభ వస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

# జీరో శాతానికి పడిపోయిన...



పట్టించుకోలేదు. ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఇప్పటి వరకు ఎప్పుడూ నమోదు కాలేదు అని హరీశ్‌రావు తెలిపారు. దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉంది. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థ్యం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టుబడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

# చావు ఇంటికొచ్చి...

మండిపడ్డారు. జగన్ చుట్టూ ఉన్న వాళ్లు ఆ కుటుంబాన్ని చూసి నవ్వుతున్నారన్నారు. 'నువ్వు నవ్వుతున్నావో.. ఏడుస్తున్నావో అర్థం కావడం లేదు. మేము అనుకుని ఉంటే జగన్ ఇక్కడ అడుగు కూడా పెట్టలేడు. నన్ను, నా కుమారున్ని టార్గెట్ చేయడానికే జగన్ వచ్చాడు. ఆరోజు పులివెందులకు వెళ్తే నా భర్త పరిటాల రవిని అడ్డుకున్నావ్. ఈ రోజు మళ్లీ నన్ను నా కొడుకుని టార్గెట్ చేశావ్' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మాట్లాడినవన్నీ పచ్చి అబద్ధాలన్నారు. ప్రకాష్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్‌ను జగన్ చదువుతున్నారని విమర్శించారు. పరీక్షల్లో కాపీ కొట్టినట్టుగా పేపర్లు చూసి చదువుతున్నారని వ్యాఖ్యలు చేశారు. పాపిరెడ్డిపల్లిలో అనుకోకుండా ఒక సంఘటన జరిగిందని.. కానీ దాన్ని కొడవండ్లు, మారుణాయుధాలు అంటున్నారన్నారు. అలాంటివి పులివెందులలోని బాత్ రూముల్లో చంపేందుకు ఉపయోగిస్తారంటూ ఎద్దేవా చేశారు. గ్రామాల్లోకి వచ్చి చిచ్చు పెట్టాలని జగన్ చూస్తున్నారని ఆరోపించారు. జగన్ చిన్నాన్ని చంపితే న్యాయం చేయమని చెల్లెలు సునీత అడిగిందని.. చెల్లెలుకు న్యాయం చేయలేని జగన్ ఇక్కడికొచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. తల్లి, చెల్లెళ్లకు న్యాయం చేయలేని జగన్.. లింగమయ్య కుటుంబానికి ఏం న్యాయం చేస్తారని నిలదీశారు. మాజీ సీఎంగా ఉండి ఎస్ఐ గురించి నీచంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పోలీసులను గుడ్డలూడదీస్తానని చెబుతున్నారని.. జిల్లా ఎస్పీతో పాటు పోలీసులు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. 'పోలీసులు నీకు ఈ రోజు రెడ్ కార్పెట్ వేశారు. ఎస్ఐ మాకు ఫోన్ చేయించాడని బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్పు. మేము భగవద్గీత మీద ప్రమాణం చేసి చెబుతాము' అంటూ సవాల్ విసిరారు. జగన్ పర్యటనను పోలీసులు, టీడీపీ వాళ్లు ఎక్కడా అడ్డుకోలేదన్నారు. జగన్ చేసిన వ్యాఖ్యల మీద కచ్చితంగా పోలీసులు స్పందించాలన్నారు. ఎంపీపీ ఎన్నికల గెలుచుకోలేక తోపు జీరో అయ్యాడని.. ఆ జీరో మాటలు విని ఇంత దూరం జగన్ వచ్చారంటూ ఎమ్మెల్యే పరిటాల సునీత వ్యాఖ్యలు చేశారు. కాగా.. పాపిరెడ్డిపల్లిలో ఇటీవల హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శించారు. ఈరోజు కుంటిమద్ది గ్రామ సమీపంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న జగన్.. అక్కడి నుంచి రామగిరి మండలం పాపిరెడ్డిపల్లెకు చేరుకున్నారు. లింగమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారికి అండగా ఉంటానని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ సీఎం.. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాప్తాడు పర్యటన ముగించుకుని తిరిగి బెంగుళూరు బయలుదేరారు. అయితే బెంగళూరు నుంచి పాపిరెడ్డిపల్లికి వైఎస్ జగన్ ప్రయాణించిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో రోడ్డు మార్గంలో బెంగుళూరుకు బయలుదేరారు జగన్.

# ఎంపీలతో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించారు : కేంద్ర సహాయ మంత్రి




హైదరాబబాద్ : డీలిమిటేషన్ పై హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలుసుకునేందుకు పథకం రచించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కేటీఆర్ జైలుకు వెళ్లకుండా రక్షించేది రేవంత్ రెడ్డేనని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చెన్నైలో జరిగిన సమావేశానికి వీరిద్దరు హాజరయ్యారని గుర్తు చేశారు. త్వరలో మరోసారి సమావేశమయ్యేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. వీరిద్దరు కలిసి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటు వేయించారని బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇద్దరు కలిసి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేటీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిని పోటీలో నిలపలేదని అన్నారు. వరుస ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు మళ్లీ కుట్ర చేస్తున్నారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు.

# వాలంటీర్ల జీతాలు...

పెడతానన్నారు. గత ప్రభుత్వం వాలంటీర్లను త్రిశంఖ చక్రంలో పడేశారని వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్లను తీసుకున్నప్పుడు సేవ చేయడానికి అని పెట్టారన్నారు. కేబినెట్‌లో వాలంటీర్లకు సంబంధించి మాట్లాడటానికి ఎలాంటి అవకాశం కనిపించడం లేదన్నారు. వాలంటీర్ల పేరుతో ఉద్యోగాలు అని చెప్పి మాయ చేశారని.. ఇప్పటికే 25 వేల కోట్లు దోచేశారని ఆరోపించారు. సికిల్ సెల్ ఏనిమియా వ్యాధి బాధితులకు బ్లడ్ అవసరమని.. సీఎస్ఆర్ నిధులతో అయినా ఏర్పాటు చేయాలన్నారు. సికిల్ సెల్ ఏనిమియా వ్యాధి డ్రైవ్ చేసి గుర్తించాలని... దీనిని కేబినెట్ దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు. సీఎం చంద్రబాబుతో చర్చించి అంగన్వాడీలతో పోషక పదార్థాలు అందించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. 2018లో వచ్చినప్పుడు విన్న అన్ని సమస్యలు తన గుర్తు ఉన్నాయని.. కాబట్టే మళ్ళీ వచ్చానని తెలిపారు. సికిల్ సెల్ ఏలేమియా వ్యాధికి సంబంధించి సీఎంకు అవగాహన ఉందన్నారు. 2.50 వేల ఎకరాల భూమిలో కాఫీ పంట వేస్తున్నామన్నారు. ఇక్కడ ఉన్న భూములను అందరికి అందుబాటులోకి వచ్చేలా చేస్తున్నామన్నారు. దింసా డాన్స్ చేసే వాళ్లకు, ఉసిరి, స్టాబేర్రి, లాంటి పంటలు వేసి ఉమ్మడి సాగు చేస్తే జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి నిధులు తీసుకువచ్చి డెవలప్ చేస్తామన్నారు. అటవీ శాఖ, మార్కెటింగ్ శాఖ ద్వారా పండించిన పంటలను విశాఖలో మార్కెటింగ్ చేస్తానని తెలిపారు. కురిడి గ్రామాన్ని ప్రయోగాత్మకంగా ఎంచుకుని వాణిజ్య పంటలు పండించాడానికి మార్గాలు వెతుకుతామన్నారు. నరేగా జాతీయ ఉపాధి హామీ పథకం నుండి నిధులు తీసుకువచ్చి పంచాయితీ రాజ్ శాఖ ఉపాధి కల్పిస్తామని తెలిపారు. సినిమా వాళ్లకు, టీవీ సీరియల్ వారికి అవకాశం ఉండేలా వసతులు ఏర్పాటు చేయాలన్నారు. టూరిజం శాఖ నుంచి పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో వస్తామని చెప్పారు. కుల ధ్రువీకరణ పత్రాలు కోసం చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని.. ఈరోజు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానన్నారు. వ్యాసనాలు, గంజాయి వద్దు, గంజాయి కంటే తులసి మొక్క నాటడం మంచిదని సూచించారు. కురిడి గ్రామానికి అధికారులను పంపిస్తానని.. అరకు, పాడేరుకు సంబంధించి పరిశ్రమలు ఏర్పాటు చేయలేమని తెలిపారు. టూరిజంలా గ్రామ దేవతల ఆలయాలను సాంస్కృతిక శాఖతో కలిపి అభివృద్ధి చేయడానికి చూస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతం అందాలు పెరిగేలా చూడాలి తప్ప అందం పోయేలా ఉండకూడదన్నారు. తాను గిరిజనుడిగా పుట్టలేదు కానీ ఆలోచన ఉందన్నారు. కేరళ టూరిజం మోడల్‌ను దృష్టిలో పెట్టుకుని అరకు టూరిజం కూడా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కురిడి గ్రామానికి వ్యక్తిగతంగా ఐదు లక్షలు ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# ఎయిర్‌పోర్టు పనులు త్వరలో...



యాక్సిస్ రోడ్లు కూడా 37 శాతం పూర్తయ్యాయని చెప్పారు. తొమ్మిది నెలల్లో 29 శాతం నుంచి 71 శాతానికి తీసుకువచ్చామన్నారు. త్వరలో దేశవ్యాప్తంగా మూడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయని.. అందులో భోగాపురం ఒకటి కావటం గర్వకారణమని చెప్పుకొచ్చారు. త్వరలో తాజ్ సంస్థ హెూటల్ నిర్మాణం చేయనుందని తెలిపారు. 3.8 కిలోమీటర్ల మేర పెద్ద రన్ వే నిర్మాణం భోగాపురంలో జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ పనులు సంతృప్తిగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామివారి ఆలయంపై ఇటీవల ఎగిరిన విమానాలు తమ శాఖకు చెందినవి కాదని.. ఆ విమానాలు రక్షణ శాఖకు చెందినవన్నారు. వారితో సంప్రదించి మరోసారి ఆలా జరగకుండా చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కాగా.. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు అని నామకరణం చేశారు. జీఎమ్మార్ సంస్థ మొదటి విడత కింద రూ.4,650 కోట్లతో భోగాపురం విమానాశ్రయ పనులు చేపట్టింది. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఆ సంస్థ ప్రకటించినప్పటికీ జనవరి నాటికే పూర్తి చేయించాలన్ దృఢనిశ్చయంతో ఉంది ప్రభుత్వం. మొత్తం 2203 ఎకరాల్లో భోగాపురం పనులు చేపట్టాగా.. అదనంగా మరో 500 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని జీఎంఆర్ కోరగా అందుకు సర్కార్ అంగీకారం తెలిపింది. భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి ఎంతగా ఉపయోగపడుతుందనేది ప్రభుత్వ ఆలోచన. ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర అభివృద్ధిగా ఊతంగా నిలువనుంది. అలాగే విమానాశ్రయం రహదారి కోసం భోగాపురం మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో 60.8 ఎకరాలను సేకరించారు. ఎన్‌హెచ్ 16 నుంచి విమానాశ్రయం వరకు అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.

## తాహాసిల్దార్ నీ సన్మానించిన .....
## జనసేన పార్టీ నాయకులు



బుచ్చినాయుడు కండ్రిగ,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: నూతనంగా ఎంపికైన బుచ్చినాయుడు కండ్రిగ మండలం తాహసిల్దార్ కి, జనసేన పార్టీ తరఫున సెలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మండల అధ్యక్షుడు భాష,జనసేన మండ ల కమిటీ నాయకులు కొత్తపాలెం సర్పంచ్ హరి,పార్లపల్లి సర్పంచ్ చలపతి, ఉపాక్షు లు, భాస్కర్,ప్రధానకార్యదర్శి బాలాజీ, ప్రధాన కార్యదర్శి డిల్లిబాబు,ప్రధాన కార్య దర్శి హరిబాబు,సంయుక్త కార్యదర్శి మురళీ,గురవయ్య,లిలకుమార్,రవి కుమార్ హరీష్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త నాధముని నీ పరామర్శ
### చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: వెన్నెముక సమస్య అనారోగ్యంతో బాధప డుతున్న టిడిపి కార్యకర్త ను మంగళవారం సమాచారం, అందు కున్న చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు వెన్నుపూస సమస్యతో బాధపడుతూ... ఇటీవలే కోలుకున్న బాధితుడ్ని పరామర్శిం చారు. వివరాలు ఇలా... చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో పెనుమూరు మండలం పులికల్లు గ్రామ పంచాయతీ గొడుగుమానుపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నెల్లెపల్లి నాధము ని వెన్ను ముక్క సమస్యతో గత ఆరు నెల లుగా మంచానికి పరిమితమై కొంచెం కొంచెం ఆరోగ్యం కుదురుటపడుతూ ఇప్పు డిప్పుడే కోరుకుంటున్నారు. స్థానిక నాయ కులు కార్యకర్తలతో కలిసి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలని అడిగి తెలుసుకున్నారు. అధై ర్య పడవద్దని చెప్పి మనోధైర్యాన్ని కల్పిం చారు. మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రయ్య నాయుడు, గంధ మనేని రాజశేఖర్నాయుడు,శ్రీధర్ యాదవ్, కోదండ యాదవ్,సూరి రెడ్డి,ప్రసాద్ యాద వ్ రమేష్ కోదండపాణి దిలీప్ కుమార్, పట్టాభి,రవి,గిరి,నరేష్,హేమాద్రి,షణ్ముఖ వర్మ ,బాలాజీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంపై రూ.500 భారం




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 08: శ్రీకాళహస్తి పెరిగిన నిత్యావసర ధరలకు తోడు గ్యాస్,పెట్రోలు,డీజిల్ ధరలు పెంచడం ద్వారా ప్రతి కుటుంబంపై మోడీ ప్రభుత్వం నెలకు రూ.500 అదనపు బారా న్ని మోపనుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సీపీఎం నేతలు మంగళవారం నిరసన తెలిపారు. ఇప్పటికే విద్యుత్, నిత్యావసర ధరలు పెరిగి అల్లాడుతున్న దేశ ప్రజానీకంపై గ్యాస్ సిలిండర్ పై రూ.50, పెట్రోలు, డీజిల్ పై రూ.5 పెంచి మోడీ గుది బండగా మారా డంటూ విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజ నాల కోసమే ఇదంతానంటూ మండిపడ్డా రు. గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరల పెంపు విష యంలో మోడీ వెనక్కి తగ్గకుంటే దేశవ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. నాయ కులు గంధం మణి,రెడ్డిపల్లి సురేష్, రమణ య్య,వెంకటేష్,గురునాధం,రాధమ్మ, మనో హర్,కుమార్,రాజా,ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జ్యూట్ బ్యాగులను వినియోగిద్దాం....
## పర్యావరణాన్ని పరీక్షించుకుందాం...
### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 08: జ్యూట్ బ్యాగులను వినియోగించి, పర్యావ రణాన్ని పరీక్షించుకుందా మంటూ పిలుపు నిచ్చారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. పెరికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో పెరికే ఫౌండేషన్ అధినేత పెరికే వరప్రసాద్.. జ్యూట్ బ్యాగులను విని యోగం వల్ల కలిగే ప్రయోజనాల పై అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యూట్ బ్యాగు లను వినియోగం వల్ల కలిగే ప్రయోజ నాలను ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలని సూచించారు.




# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
### ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం -ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: కుప్పం ప్రాంత మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. మంగ ళవారం కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో అలీప్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన 50 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సర్టి ఫికెట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం లోని మహిళలు ఆర్థికంగా బలంతో చెందా ల అన్నది సీఎం చంద్రబాబు ఆశయమని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సహకారంతో కుప్పంలో అలీఫ్సంస్థ అవిసాహిక మహిళా పరిశ్రమ కవితలను ప్రోత్సహిం చేందుకు ముందుకు రావడం హర్షనీయమన్నారు. మహిళలు వివిధ రకాల ఉత్పత్తులను స్థానికంగానే రూపొందించి కుప్పం కి మంచి పేరు తేవాలని వారు కోరారు. కార్యక్రమం లో కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మరమ్మత్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ సురేష్ బాబు,మున్సిపల్ అధ్యక్షుడు రాజకుమార్, కుప్పం నియోజకవర్గ విస్తరణ విభాగ సభ్యులు,వెంకటరమణ బాబు,కన్నన్, గిరిధర్,జనసేన నేత నరేష్,బిజెపి నేత శివకుమార్,శాంతిపురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కౌన్సిలర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యానాదివెట్టు లో గ్రామసభ (రికార్డుల పరిశీలన)
### గూడల వారి పాలెం, సాతం బేడు లో పైలట్ విలేజ్ రి సర్వే

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: వరదయ్య పాలెం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రాజెక్టు కార్య క్రమము ను మంగళ వారం వరదయ్య పాలెం మండలం లోని యానాది వెట్టు, లో గ్రామ సభ (రికార్డుల పరిశీలన) కార్యక్రమం తహసీల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరి గింది, తరువాత గూడలవారి పాలెంలో పైలట్ ప్రాజెక్టు కార్యక్రమం,ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమను ను గూడల వారి పాలెం సర్పంచ్ చంద్రా రెడ్డి, రైతుల ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహిం చారు,ఈ కార్యక్రమం కు తహసీల్దార్ రాజ శేఖర్, సూళ్లూరుపేట డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ బి ప్రసాద్ రావు, మండల భూ సర్వేఅధికారి వెంకటరమణయ్య, ప్రాజెక్టు రీ సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించారు. రీ సర్వే ద్వారా భూ వివాదా లకు తెరపడుతుందని, భూతగాదాలను రూపుమాపచ్చని, నిక్కచ్చి కొలతలతో హద్దులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు చలపతి,మాధవి,గ్రామ సర్వేర్లు రూప్ చందు,హరీష్,మునస్వామి,మణి కండ, దొరస్వామి,హేమంత్, ఉదయ్, చందు, జయ సాయి, బాల మురుంచంద్రా రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.








## గ్రామాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించిన ఎంపీడీవో


శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 8: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం వేసవికాలం భూగర్భ జలాలను తగ్గి మండలం లో త్రాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నందున మంగళవారం సి. బండపల్లి, కర్లగట్ట, కడపల్లి గ్రామాలలో త్రాగునీటి సరఫరాను ఎంపీడీవో ఏ.పీ.ఆర్. కుమార్ పరిశీలించి అంతరాయం లేకుండా తాగునీటి సరఫరాకు తగు చర్యలు తీసుకో వాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి, సర్పం చులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ త్రాగునీరు సమస్య తలెతకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తన దృష్టి కి తీసుకురావాల్సిందిగా ఆయన కోరారు. నీటి కొరత దృష్ట్యా అక్రమ కుళాయిలను స్వచ్ఛందంగా తొలగించవలసిందిగా ప్రజల ను కోరారు. అనంతరం బేవనపల్లి గ్రామం లోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి కేంద్రం ద్వారా పంపిణీ చేయుచున్న పౌష్టికా హారం కిట్ ను పరిశీలించారు. మరియు వంట గదిలో కావాల్సిన సదుపాయాలను అంగన్వాడీ కార్యకర్త ఎంపీడీవో దృష్టికి తీసుకురాగా సదరు రిపేర్లను వెంటనే చేపట్టాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి మరియు ఇంజనీరింగ్ సహాయకులను ఆదే శించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్ అంజాద్ భాష, ఎం హరీష్ కుమార్,ఇంజనీరింగ్ సహాయకులు శివాజీ, అశ్విని,తదితరులు పాల్గొన్నారు.





## 30 జీవో అమలుతో ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం
### తహశీల్దార్ భీమేశ్వరరావు

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: అన్నమయ్య జిల్లా పీలేరు గతంలో అమ లులో ఉన్న 225వ జీవోను రద్దు చేస్తూ, ప్రభుత్వం తాజాగా 30వ జీవోను అమలు చేయడముతో పేదవర్గాలకు న్యాయం జరు గుతుంద ని పీలేరు తహసీల్దార్ భీమేశ్వర రావు తెలిపారు.మంగళవారం స్థానిక రెవె న్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే ఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తహశీల్దార్ వివరించిన ప్రకారం, 30 జీవో అమలుతో 2019 సంవత్సరానికి ముందు మౌలిక సదుపాయాల వరకు (మోల్డింగ్స్ వరకు) ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులువారి వద్ద ఇంటి పన్ను,కరెంట్ బిల్లు, పంచా యతీ రికార్డులు వంటి వి ఉంటే,వారుతమ స్థలాలను ప్రభుత్వం నుంచి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం పొందుతారు. అయితే, ఇందుకోసం లబ్ధి దారులు ప్రభుత్వానికి మార్కెట్ విలువ ఆధారంగా చలానా (వెరు సు) కట్టించాల్సి ఉంటుంది.ఈ నూతన జీవో ద్వారా గతంలో 225 జీవో కింద అమ లవుతున్న పాత పథకాలన్నీ రద్దు చేయ బడ్డాయి. ఇప్పుడు 30 జీవో ప్రకారం ఏ పేదవారు అయినా తమ స్థలంపై ఇంటిని నిర్మించి, అవసరమైన ఆధారాలుతో నమో దు చేసుకుంటే ప్రభుత్వం వారిని చట్టబద్ధం గా గుర్తించి రిజిస్ట్రేషన్ చేసి మంజూరు చేస్తుంది. దీని వల్ల గడచిన సంవత్సరాలు గా భవనాలు నిర్మించుకున్నా,రిజిస్ట్రేషన్ లేని కారణంగా మౌలిక సదుపాయాల నుండి వంచితులుగా ఉన్న పేద కుటుంబా లకు ఊరట లభించనుంది.ఈ సందర్భంగా తహసీల్దార్ భీమేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం పేదవారి కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందని, ప్రతిఒక్కరు తమ ఆధారాలను సక్రమంగా సమర్పించి అవకాశం వినియోగించుకోవా లని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్లు చంద్ర, సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు,సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన పోస్టల్ రాష్ట్ర మహా సభలు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 08: శ్రీకాళహస్తి వేదికగా గత మూడు రోజులుగా జరిగిన అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్, ఎమ్.టి.ఎస్ రాష్ట్ర శాఖ మహాసభలు మంగళవారంతో విజయవంతంగా ముగిశాయి. మహా సభల సందర్భంగా తపాలా శాఖను కార్పొరేటీకరణ చేసేందుకు మోడీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి రాష్ట్రంలో ఉన్న తపాలా ఉద్యోగులంతా సిద్ధంగా ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు. మే నెలలో జరగనున్న నిరవధిక సమ్మెను సైతం విజయవంతం చేయడానికి సిద్ధంగుండాలని సంఘం జాతీయ కార్యదర్శి ఆర్.పి.సారంగ్ కోరారు. పోస్టుమేన్ లను తపాలా శాఖ నుండి దూరంగా ఉంచేందుకు ఐడీసిల ఏర్పాటు పేరుతో జరుగుతున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోస్టుమేన్, ఎమ్.టి.ఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. చివరిగా రాబోయే రెండేళ్ల కాలానికి 15 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్ అండ్ ఎమ్.టి.ఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సిహెచ్. విద్యాసాగర్, కార్యదర్శి కామ్రేడ్ కె.మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి 300 మంది ఉద్యోగులు డెలిగేట్ లుగా, పరిశీలకులుగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి......
## పంచాయతీ కార్మికుల సన్మానం



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: అన్నమయ్య జిల్లా పీలేరు ఇటీవల శాసన సభలో రాష్ట్ర పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని సంబంధిత పంచా యతీరాజ్ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో హర్షం వ్యక్తం చేస్తూ కలికిరి నగిరిపల్లిలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు పీలేరు పంచాయతీ కార్మికులు ఘనంగా పూల మాలలు వేసి శాలువాలతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర గ్రామ పంచా యతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు ధనవాసి వెంకట్రామయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఎలక్ట్రీషన్, డ్రైవర్స్, వాటర్ బాయ్స్, పారిశుద్ధ కార్మికులు రాష్ట్రవ్యా ప్తంగా 25 వేల మందికార్మికులు చాలీచాల ని వేతనాలతో దుర్భర జీవితం గడుపు తున్నామని గుర్తించి శాసనసభలో ప్రస్తావిం చడం సంతోషంగా ఉందని వారు కొనియా డారు.ఏళ్ల తరబడి అతి తక్కువ వేతనాల కు పని చేస్తూ పట్టణాలు, కాలువలు శుభ్రం చేస్తూ, ప్రజలకు త్రాగునీరు అందిస్తూ పట్ట ణ ప్రజలకు సేవలు చేస్తున్న మా గురించి పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, మాట్లాడడం శుభ సూచికమ ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబులేసు, పులి రెడ్డప్ప,నాగార్జున,వైయస్ మస్తాన్, చిట్టెమ్మ,సుబ్బలక్ష్మి,రాధా రాణి,సరోజ, సుబ్రమణ్యం,శాంతి కుమారి,రాజేశ్వరి పీలేరు పంచాయతీ కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లల మధుమేహ వైద్య శిబిరం



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: పిఇఎస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దొర స్వామి ఆశయం మేరకు పిఇఎస్ ఆసుపత్రి చిన్నపిల్లల విభాగములో చిన్న పిల్లల మధుమేహం (చెక్కర వ్యాధి )పై యువ రోగులకు నమ్మకము,సహాయాన్ని అంది స్తూ ఉచిత చిన్నపిల్లల చెక్కర వ్యాధి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మెడికల్ సూపరిం టెండెంట్డా"ఎన్ కె సుబ్రమణ్య, చిన్నపిల్లల విభాగాధిపతి డా" రాజేంద్ర నాయుడు తెలియజేసారు.ఈ మధుమేహ ఉచిత వైద్య శిబిరము చిన్న పిల్లల విభాగములో ప్రతిమూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తూ, మధుమేహ రోగుల జీవిత కాలాన్ని పెంచడానికి ఏర్పాటు చేయబడినది. మరియు ప్రతి బుధవారం బెంగళూరుకు చెందిన ప్రఖ్యాతి గాంచిన ఎండోక్రైనాల జిస్ట్ డా"సుష్మ గారి పర్యవేక్షణలో చిన్న పిల్లల మధుమేహ వ్యాధికి అత్యాధునిక వైద్యసేవలను పొందవచ్చును.పి ఇ ఎస్ ఆసుపత్రి, డయాబెటిక్,ఎండోక్రేయిన్ కేంద్రం బెంగళూరు వారి సహకారంతో మధుమేహ వ్యాధి గ్రస్తుల కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి గ్లూకోమీటర్ మరియు ఇన్సులిన్ మధుమేహ రోగులకు ఉచితగా అందిస్తున్నది.పి ఇ ఎస్ ఆసుపత్రి నందు మధుమేహ వైద్యసేవలు పొందిన కుటుంబాలు తమయొక్క అనుభవాలను ఇతరులకు తెలియపరచిన మరొకరు వైద్యం పొందుటకు సహాయ పడుతుంది. ఈ యొక్క వైద్య శిబిరము పి ఇ ఎస్ ఆసు పత్రి క్యాంపులో నిర్వహించబడుతుంది. ఆధునిక వైద్య సౌకర్యాలు, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ నిపుణులబృందం పర్యవేక్షణలో ఉంటుంది. ప్రస్తుతం చిన్నపిల్లల విభాగంలో సుమారు 30 మంది పిల్లలకు మధుమేహ వైద్యం అందిస్తున్నట్లు, మధుమేహంతో బాధపడుతున్న పిల్లల కుటుంబాలు తమ పిల్లల మెరుగైన జీవన నాణ్యతను పొందు టకు ఈ ఉచిత వైద్య సేవలను సద్విని యోగం చేసుకోవాలని పి ఈ ఎస్ యాజ మాన్యం కోరుతున్నది.



### బంగారం రాబడి కేసులో ...
## మరో ఐదు మంది అరెస్ట్



వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్08: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజక వర్గం వీకోట మండలంలో ఇటీవల బంగారం దారి దోపిడీ సంచలనం అయిన వార్త ప్రజలకు విధితమే,దీనికి సంబంధించిన కేసులో ఇదివరకే నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 3.394 కేజీల బరువు గల బంగారం బిస్కెట్లు పోలీసులు స్వాధీనం పరుచుకొని కోర్టుకు అప్పగించినారు.ఈ కేసు కు సంబం ధించి మొత్తం 14మంది నిందితులుగా గుర్తించినారు. వీరిలో ఈరోజు ఐదు మంది ని పోలీసులు అరెస్టు చేసినారు. అరెస్ట్ అయిన వారు మొత్తము తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా పేర్నం బట్, గుడి యాత్తం ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తిం చినారు. నిందితులు వేదాచలం వయస్సు 44, కుమారేషన్ అలియాస్ పటాస్ వయ స్సు 39, రంజిత్ అలియాస్ రంజిత్ శంకర్ వయసు35, దీపన్ చక్రవర్తి విజయం అలియాస్ దివాన్ చక్రవర్తి వయసు42, సూరవేల్ మరి అలియాస్ వేలు వయసు 48 గుర్తించినారు.ఈ కేసు విచారణలో భాగంగా ఉన్న జైపాల్ వారి కారు డ్రైవర్ ముక్రం లో కలిసి దొంగతనానికి ప్లాన్ చేశారు. మొత్తం ఈ కేసులో 14 మంది నిందితులు పాల్గొన్నారు. అందులో భాగం గా 2025 ఏప్రిల్ 5వ తేదీన మధ్యాహ్నం వీకోట మండలం రాఘవ పల్లి గ్రామ సమీ పంలోని విద్యుత్ సబ్స్టేషన్ ముందర వీకోట పలమనేరు జాతీయ రహదారిపై వీకోట అర్బన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పె క్టర్ మరియు వారి సిబ్బంది కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్నప్పుడు కే ఏ 04 ఎం కె 6 8 2 5 నంబర్ గల ఇన్నోవా కారులో కేజే పట్టణానికి చెందిన జైపాల్ ముక్రం, బాబు, షణ్ముగం, వీరి వద్ద నుండి మూడు కేజీలకు పైన బరువున్న ఐదు బంగారు బిస్కెట్లను మరియు నేరానికి ఉపయోగిం చిన ఇన్నోవా కారును స్వాధీనంపరచుకొని వారిని అరెస్ట్ చేయడం జరిగినది. ఇందు లో భాగంగా ముద్దాయిలు నిన్నటి దినం అనగా 2025 ఏప్రిల్ ఏడవ తేదీన సాయం త్రం నాయకనేరి రిజర్వ్ ఫారెస్ట్ ఘాట్లోని వీకోట పేరు నెంబర్ జాతీయ రహదారిలో ని శ్రీ ఆంజనేయస్వామి గుడి వద్ద అనుమా నాస్పదంగా తిరుగుతున్నారని సమాచా రంతో వీరిని పట్టుకొని అరెస్టు చేయడమై నది ఈ కేసు కు సంబంధించి ఇంకా మిగి లిన 4 మంది నిందితులను అరెస్టు చేయా ల్సి ఉందని పలమనేరు డిఎస్పి డేరంగుల ప్రభాకర్ ఈరోజు వీకోటలో విలేకరుల సమావేశంలో తెలియజేసినారు.

### యువ గర్జన యంగ్ ఇండియా కార్యక్రమంలో ....
## కర్ణాటక పవన్ కళ్యాణ్ సంఘ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మురళీగౌడ్,రాష్ట్ర సలహాదారు సంతోష్



బెంగళూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: బెంగళూరులోని ఆవలహళ్లిలో అమర వీరుల దినోత్సవం సందర్భంగా "యువ ఘర్జనే" సంస్థ నిర్వహించిన "యువ భారత్" అనే కార్యక్రమానికి మా సంస్థను ఆహ్వానించారు, యువగర్జనే సంస్థ మమ్మ ల్ని ముఖ్య అతిథిగా ఆహ్వానించింది.ఈ యువ ఘర్జనే సంఘటన్ భగత్ సింగ్ సిద్ధాంతాలు మరియు నేటి యువ తరానికి ఆయన ఆదర్శాలు,దేశభక్తి, యువతలో ఆయన పోరాట మార్గాన్ని బోధిస్తూ, వారి లో దేశభక్తిని పెంపొందిస్తూ సామాజిక సేవ లో నిమగ్నమై...ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబ డ్డాయి, వాటిలో భరత నాట్య, భగత్ సింగ్ రే జీవిత చరిత్రనాటకం ఖచ్చితంగా ఉత్కం ఠభరితంగా ఉంటుంది. మా బాస్ పవన్ కళ్యాణ్ పై ఆయనకున్న ప్రేమ ఆయన మాట్లాడే ప్రతి మాటలో కనిపిస్తుంది, రాబో యే రోజుల్లో మాసంస్థ మద్దతు, ప్రోత్సాహం అందించాలని కోరారు,అఖిల్ కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుంది.ఈ సందర్భంగా మా సంస్థ తరపున కె.సి. రాష్ట్ర అధ్యక్షుడు మురళీ గౌడ్, రాష్ట్ర కమిటీ సలహాదారు సంతోష్ (హడిగెరె) పాల్గొన్నారు. ఈ అత్యద్భుత మైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించబడినందుకు, గౌరవప్రదంగా వీడ్కోలు పలికినందుకు మేము గౌరవించ బడ్డాము"యువ ఘర్జనే సంస్థ అధ్యక్షులకు మరియు అధికారులకు మా సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పవన్ అలా ముందుకు...

విజయవాడ : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బాటలు మెరుగుపర్చుకుంటున్నారు. అన్ని సామాజికవర్గాలను కలుపుకుని వెళుతూ తన లక్ష్యాన్ని ఆయన నిర్దేశించుకున్నట్లే కనపడుతుంది. తనకు ఇంతటి విజయాన్ని అందించిన కాపు సామాజికవర్గంతో పాటు అభిమానుల ఆశలు నీరుగార్చకుండా కొంత ఆలస్యమయినా అనుకున్న టార్గెట్ ను రీచ్ అవ్వడానికి ఒక మార్గాన్ని రూపొందించుకుంటున్నారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇటు కాపు సామాజికవర్గం, అటు కమ్మ సామాజికవర్గంతో పాటు బీసీ ఓటర్లతో పాటు అన్ని వర్గాలను తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు పవన్ కల్యాణ్ చేస్తున్నట్లే కనిపిస్తుంది.ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నుంచి ఫుల్లు సపోర్టు పవన్ కల్యాణ్ కు ఉంది. మోదీ నుంచి కింది స్థాయి నేతల వరకూ పవన్ కల్యాణ్ ను అభిమానిస్తున్నారు.

### శ్రీకృష్ణ అర్జునుడు లాగా.....
# మేము ఇద్దరు కలిసి ఉంటాం కలిసి అభివృద్ధి చేస్తాం

**ఎంపీ దగ్గు మల్ల ఎమ్మెల్యే డాక్టర్ థామస్ – ఎస్సీ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం**

**జీడీ నెల్లూరు నియోజకవర్గంలో రెండు ఎకరాలతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం .. ఎంపీ ఎమ్మెల్యే**





ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: శ్రీకృష్ణ అర్జునుడు లాగా మేమిద్దరూ కలిసి మెలిసి ఉంటున్నాం,కలిసిమెలిసి అభివృ ద్ధి చేస్తాం మా మధ్య విభేదాలు లేవు అని చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. మంగ ళవారం ఎస్ఆర్ పురం మండలం మంగుంట గ్రామంలో 28 లక్షలతో ఎంపీ నిధులతో అంగన్వాడీ కాంపౌండ్ వాల్ సిసి రోడ్లు గోకులం షెడ్లను ఎంపీ ఎమ్మెల్యే ఇద్ద రు కలిసి ప్రారంభించారు అలాగే అంగన్వా డి పిల్లలతో కొంతసేపు ముచ్చటించారు. అనంతరం ఎంపీ దగ్గుమల్ల ప్రసాద రావు మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజ కవర్గంలో సమన్వయంతో అభివృద్ధికి కృషి చేస్తాం అని తెలిపారు అలాగే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ సెటిల్ అయ్యాం మేము దోచుకోవడానికి దాచుకో వడానికి రాలేదు పేదల అభివృద్ధి కోసమే వచ్చాం మన నియోజకవర్గనికి రెండుసార్లు నారా చంద్రబాబు నాయుడుని తీసుకు వచ్చిన ఘనత మా ఇద్దరిదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో మన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో 2000వేల ఎకరాలతో పరిశ్రమ ఏర్పాటు కు కృషి చేస్తున్నాం ఈ పరిశ్రమ ఏర్పాటు అయితే నియోజకవర్గంలో చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తా మని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంధమనేని జయ శంకర్ నాయుడు జిల్లా సీనియర్ నాయ కుడు గంధమనేని రాజశేఖర్ నాయుడు మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్ మండల యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి జీవన్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం, పంచాయ తీరాజ్ డి ఈ ఆనంద్ రెడ్డి,ఎంపీడీవో మోహన్ మురళి పంచాయతీరాజ్ ఏఈ సునీల్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ కుమార్ ఏపీఓ లలిత, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ గుణశేఖర్ ఆచారి,పైనేని మురళి పైనేని ధనంజయ నాయుడు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు జీవన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మధ్యతరగతి వ్యాపారులకు.....
# అండగా నిలుస్తున్న ముద్ర లోన్ పథకం

## తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు డా. చంద్రప్ప.

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 08: శ్రీకాళహస్తి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ముద్ర లోన్ పథకంతో దేశంలో అనేక మంది లబ్ధి పొందారని బీజేపీ నేత డా. చంద్రప్ప పేర్కొన్నారు. ముద్ర లోన్ ను ప్రారంభించి 10 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా డా. చంద్రప్ప మాట్లాడుతూ ఆర్థికంగా ఎదిగేందుకు సరియైన ప్రణాళిక ఉన్నప్పటికీ ఆర్థికంగా బలహీనంగా ఉండడంతో పేదవారు వారి లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారని.అటువంటి వారిని దృష్టిలో పెట్టుకోని నరేంద్రమోదీ ప్రభుత్వం ముద్ర లోన్ పథకానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు . ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి 2024మార్చి నాటికే దాదాపు 37.76 కోట్ల లోన్లను మంజూరు చేయబడ్డాయనే విషయాన్ని డా. చంద్రప్ప గుర్తు చేశారు. అయితే అధికారిక లెక్కల ప్రకారం ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ. 20.43 లక్షల కోట్ల రుణాలను పొందారని ఆయన తెలిపారు. ముద్రా యోజన స్కీం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆయన వివరించారు. గతంలో ఈ పథకం ద్వారా రూ.10 లక్షల వరకే రుణం పొందేవారని, కానీ 2024 బడ్జెట్‌లో ఈ పథకం కింద రుణ పరిమితిని 20 లక్షల వరకు పెంచారని ఆయన అన్నారు. మధ్య తరగతి వ్యాపారులకు ఈ ముద్ర లోన్ పథకం భరోసాగా నిలుస్తుందనిమధ్య తరగతి వ్యాపారులకు ఈ ముద్ర లోన్ పథకం భరోసాగా నిలుస్తుందని,



ఎస్సీ, ఎస్టీ, బీసీలే 50 శాతానికి పైగా ఈ ముద్ర లోన్ తో ప్రయోజనం పొందారని, ఇందులో 70 శాతానికి పైగా మహిళలు లబ్ధి పొందారని డా. చంద్రప్ప స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా , జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్ ,పోలింగ్ బూత్ అధ్యక్షులు అరుణ ,ప్రియాంక , మమతా,గీతా, తదితరులు పాల్గొన్నారు.

# జరా వారి పల్లి లో లోపించిన పారిశుధ్ధి

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: పలమనేర్ మండలం జరా వారి పల్లిలో జననివాసం మధ్య పారిశుద్ధ కోపం అంటు రోగాల బారిన పడింది,చెత్తాచెదారం అధ్వా నంగా తయారై అప కృత వాతావరణంగా మారింది. కనీసం పారిశుద్ధ చ ర్యలు చేపట్టి ఎన్నేళ్లు అయిందో చెప్పలేని పరిస్థితుల్లో గ్రామం అంతటా ఉంది ప్రధానంగా అక్కడ నే దొడ్డిపల్లీ ప్రభుత్వ హైస్కూల్ ఉంది హై స్కూల్ ముందు విపరీతంగా పారిశుద్ధ్యం కూపం పడిఉంది. తొలగించే వారే కరవ య్యారు. ప్రస్తుతం పాఠశాల ముందే ఇలా ఉండడం వల్ల పాఠశాలలో చదువుకునే చిన్నారులకు అంటు రోగాలు సోకి, అవస్థ లు ఎదుర్కోక ముందే సంబంధిత అధికారి స్పందించి పారిశుద్ధ్య చర్యల చేపట్టాలని అనారోగ్య బారిన పడకుండా జాగ్రత్తలు సూచించాలని,అందుకుకారణమైన మురికి కూపాలను తొలగించాలని,ప్రజలు చెబుతు న్నారు. అయితే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని స్వచ్ఛభారత్ గుండా చెత్తను తొలగించి వర్మీ కంపోస్ట్ కు చేర్చి,చెత్తనుండి సంపద సృష్టించి అదే గ్రామానికి అభివృద్ధి పనులకు ఉపయోగించాలని పదేపదే సంబంధిత అధికారులకు చెబుతున్న ఇట్టి పరిస్థితుల్లో



గ్రామాలు నిండుకొని ఉన్న పట్టించుకునే పరిస్థితి లేదు. వర్మీ కంపోస్టు కేంద్రానికి చేరును లేదు. గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త పడి ఉన్నాయి. అధికా రులు చొరవ లేదని ఏమాత్రం చొరవ చూప క పోవడమే ఇలా గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం నిండుకొని ఉండడం పరిశీలించవచ్చు మరి పెద్ద కాలువ చెరువు కు వెళ్లే రహదారి పక్కనే మరి అద్వానంగా చెత్తాచెదారం కాలువకు కప్పు కొని ఉంది పరిస్థితి చాలా దారుణంగా ఉంది, అద్వాన స్థితిగా మారిన ఈ దారి కాలవగుండా మురికి నీరు భయంకర పరిస్థితిలో ముక్కు లు మూసుకుని, స్థితిలో చేరుకుంది గందర గోళం మధ్య, ముక్కుకు వాసన చేరితే రోగా లు బారినపడే అవకాశాలు ఉన్నాయంటూ ఈ విషయంలో అధికారులు ఏమాత్రం చర్యలు చేపట్టడం, లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు ప్రజాప్రతినిధులు మండల అధికారు లు జిల్లా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య కూపాన్ని వెంటనే తొల గించి ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

### శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో
# శ్రీరామనవమి సందర్భంగా పూజా కార్యక్రమాలు

వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 08: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి, ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా పూజా కార్యక్రమాలు జరుగుతున్నవి మొదటి రోజు బోడి రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, కుటుంబ సభ్యులు రెండవ రోజు బోడి రెడ్డి చంగల్రాయిరెడ్డి కుటుంబ సభ్యులు ఈరోజు స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద్ రెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు జరిగినవి ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కార్య నిర్వహణ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. గుడి పౌరోహితులు తీర్థప్రసాదాలు ఇచ్చి భక్తులకు ఆశీర్వాదాలు తెలియజేసినారు.



## వైసీపీ సీఎంగా.. భారతి

విజయవాడ : వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదుప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుందిఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

## మ్యాట్రిమోనీ యప్ తో మోసం

హైదరాబాద్ : హైదరాబాద్‌కు చెందిన ఒక యువతి ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తి చేతిలో లైంగిక వేధింపులకు, ఆర్థిక దోపిడీకి గురైంది. ఆమె ఫిర్యాదు ఆధారంగా, చిల్కల్‌గూడ పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడు, నాగోల్ నివాసి అయిన 34 ఏళ్ల కొర్రా రాజా అలియాస్ కొర్రా రాజ్ చౌహాన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మాయమాటలతో నమ్మించి బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నట్లు నిందితుడు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బాధితురాలు ఏప్రిల్ 1న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చిందిచిల్కలగూడ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ బి. అనుదీప్ మాట్లాడుతూ.. నిందితుడు మ్యాట్రిమోనియల్ యాప్ ద్వారా యువతిని సంప్రదించాడని, ఆమె నమ్మకాన్ని సంపాదించడానికి మూడు నెలలపాటు మాయ మాటలు చెప్పినట్లు గుర్తించారు. ఆమెతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పరచుకున్న తర్వాత, పలుమార్లు ఆమెపై లైంగిక దాడి చేశాడు. తరువాత ఆమె సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించి ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. రూ. 1.5 లక్షలు బలవంతంగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. కొర్రా రాజాకు ఆల్రెడీ మ్యారేజ్ అయినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.అతను మహిళలను ట్రాప్ చేసేందుకు మ్యాట్రిమోనియల్ సైట్లలో అనేక నకిలీ ప్రొఫైల్‌లను సృష్టించాడని పోలీసులు చెబుతున్నారు. బాధితులను ఆర్థికంగా, మానసికంగా దోపిడీ చేసేవాడని వెల్లడించారు. విచారణలో, నిందితుడు వివాహ యాప్‌ల ద్వారా చాలామంది మహిళలను వేధించినట్లు అంగీకరించాడు. పోలీసులు మ్యాట్రిమోనియల్ యాప్ నుంచి చాట్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీ రుజువులు, ఇతర డిజిటల్ ఆధారాలతో సహా బలమైన ఆధారాలను సేకరించారు.?

## రైజింగ్ స్టేట్‌గా ఆంధ్ర

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్థిర ధరల ప్రకారం దేశంలోనే అత్యుత్తమ ఆర్థిక వృద్ధిని కనబరిచింది. రాష్ట్రం సాధించిన 8.21 శాతం వృద్ధి రేటు దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో రెండవ అత్యధికం. ఈ విషయాన్ని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ తాజాగా విడుదల చేసిన తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ జాబితాలో మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడు 9.69 శాతం వృద్ధి రేటుతో మొదటి స్థానంలో కొనసాగుతోంది. అయితే, ఆంధ్రప్రదేశ్ సాధించిన ఈ గణనీయమైన వృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక సానుకూల సంకేతంగా నిలుస్తోంది. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ తన ఆర్థిక వృద్ధి పథంలో స్పష్టమైన మెరుగుదలను కనబరిచింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో (2023-24) నమోదైన 6.19 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2.02 శాతం అధికంగా, అంటే 8.21 శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషం. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకుంటున్నదనడానికి నిదర్శనం. ఇక ప్రస్తుత ధరల విభాగంలో రాష్ట్ర వృద్ధి రేటు మరింత ఎక్కువగా, 12.02 శాతంగా నమోదైంది. ఇది ద్రవ్యోల్బణం, ఇతర ఆర్థిక అంశాల ప్రభావాన్ని సూచిస్తుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక వృద్ధి రేటులో దేశంలోనే రెండో స్థానానికి చేరుకోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తన అధికారిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. "ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్" అంటూ ఆయన తన ఆనందాన్ని ప్రజలతో పంచుకున్నారు. గతంలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సవాళ్ల నుండి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్మాణాత్మక చర్యల ఫలితంగానే ఈ స్థాయి వృద్ధి సాధ్యమైందని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారుఈ అద్భుతమైన విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరి సమష్టి కృషి, విజయంగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలకు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో బంగారు భవిష్యత్తును నిర్మించుకోవడం కోసం అందరూ కలిసి ఐక్యంగా ప్రయాణం కొనసాగిద్దామని ఆయన ఉద్బోధించారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన పాలనా విధానాలు ప్రజల నిరంతర సహకారం ఈ అసాధారణ ఫలితాన్ని అందించాయని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధిని సాధించి, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన ఈ తాజా నివేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సరైన మార్గంలో పయనిస్తోందని స్పష్టంగా తెలియజేస్తోంది.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036